Aum Sri Sairam
Sri Sathya Sai Seva Organisations
Andhrapradesh

State President

Sri Sathya Sai Saran,
MIG-8,
APHB Colony,
Old Srikakulam,
Srikakulam-532001

సర్క్యులర్ నం: 05/SP/AP-VEDAM/2022 తే. 18/02/2022

ఓం శ్రీ సాయిరాం

# నమామి సాయి శత రుద్రీయం

**(శతాధిక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక మహోత్సవం)**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, శ్రీ సత్యసాయి వేద పోషణ, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, ఆంధ్ర ప్రదేశ్ వారు, స్వామి వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాబోవు నాలుగేళ్ళల్లో, రాష్ట్ర వ్యాప్తంగా మహాన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకములు (108) నిర్వహించ సంకల్పించారు.

సృష్టిలోని జీవులందరూ శారీరక మానసిక ఆరోగ్యము కలిగి సుఖశాంతులతో ఉండాలని, విశ్వశాంతి, విశ్వకళ్యాణమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము. అంతేగాక,

"రుద్రాధ్యాయి వసేద్యత్ర గ్రామేవా నగరే పిచ, న తత్ర క్షుత్భి
పాపాధ్యా దుర్భిక్ష వాదయో పిచ"

ఏ గ్రామములో, ఏ నగరంలో, ఏ ప్రదేశంలో అయితే, రుద్రాధ్యాయి ఉంటాడో, రుద్రాధ్యాయం జరుగుతుందో, అక్కడ దుర్భిక్ష, వ్యాధి, ఆకలి దప్పికలు మటు మాయం అవుతాయి అన్నది ఆర్యోక్తి.

ఈ బృహత్తర కార్యక్రమము ప్రతి జిల్లాలో, జిల్లా అధ్యక్షులచే ఎంపిక చేయబడిన సమితి/ మందిరము/ఇతర ప్రదేశాలలో నిర్వహించబడును. ఈ వేదవిహిత కార్యక్రమము రాష్ట్రమంతటా మారుమూల ప్రాంతాలలో కూడా నిర్వహించి ప్రతి నోటా, ప్రతి ఇంటా, గ్రామ గ్రామాన, రుద్రాధ్యాయం చేయించి, లోక కళ్యాన నిమిత్తమై ఏర్పాటు చేసిన సామూహిక ఆధ్యాత్మిక సేవాకార్యక్రమమే ఈ శత రుద్రీయం.

ఈ కార్యక్రమ నిర్వహణ ఇతర వివరాలకు శ్రీ సత్యసాయి వేదపోషణ రాష్ట్ర సమన్వయకర్త, Dr. హరిప్రసాద్ శర్మ ని (9440686888) సంప్రదించగలరు.

ఇందులో భాగంగా ప్రప్రధమ మహారుద్రం **విశాఖపట్నం లోని స్టీల్ సిటీ మందిరం లో** **06/03/2022** న జరుగును. ఈ కార్యక్రమం పూర్తి వివరాలు, ఆహ్వానం త్వరలో పంపగలము.

జై సాయిరాం

సదా శ్రీ సత్య సాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్ర అధ్యక్షులు

Mobile: 9440168606, Mail ID: sp.ap@sssoindia.org, rlaxmanarao@rediffmail.com,